శివాలయం నిర్మాణానికి రూ.72,116 విరాళం

విశాలాంధ్ర-సబ్బవరం : మండల కేంద్రంలోని శివాలయం నిర్మాణానికి సబ్బవరం గ్రామానికి చెందిన బండారు శంకర్రావు కుమారుడు బండారు శ్రీను రూ. 72,116 ఆర్థిక సహాయం అదివారం ఆలయ కమిటీ నిర్వాహకులకు అందజేశారు. అలాగే సబ్బవరం గ్రామానికి చెందిన బర్ల నారాయణరావు రూ.30,116 ఆర్థిక సహాయం కమిటీ నిర్వాహకులకు అందజేశారు. ఈ సందర్భంగా బండారు శ్రీను, బర్ల నారాయణ రావు లకు ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బర్ల రమణ, గెద్దం కృష్ణ, దంగేటి నాని, దంగేటి ప్రకాష్ , కర్రీ బాబు, కోరాడ శ్రీనివాసరావు, చింతల శీను, ముర్రి కనకరాజు ,ఆలయ నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా బల్లల పండుగ

విశాలాంధ్ర-యస్.రాయవరం : మండల కేంద్రం ఎస్ .రాయవరం గ్రామంలో బల్లల పండుగ వైభవంగా జరిగింది .ప్రతి సంవత్సరము గ్రామంలోని రజకులు పండగను నిర్వహిస్తుంటారు. అందులో భాగంగా పండగ రోజున గ్రామంలోని తిరిగి రజకులు బట్టలు ఉతికే ప్రదేశానికి వెళ్లి పూజలు చేశారు. శక్తి వేషాలు నేల డాన్సులతో ఊరేగింపుగా వెళ్లడంతో పాటు భారీ తీర్థం నిర్వహించారు. ఈ పండుగను చూడడానికి చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కూడా తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో రజకుల సంఘం ప్రతినిధులు చీపురుపల్లి చక్ర రావు, చీపురుపల్లి తాతారావు, బొబ్బూరి రాము, అడ్డూరి రమణ తదితరులు పాల్గొన్నారు.

అడ్డురోడ్డులో శాంతి రథం ప్రారంభం

విశాలాంధ్ర-యస్.రాయవరం : మండలంలోని ముఖ్య వ్యాపార కేంద్రమైన అడ్డు రోడ్డు లోని మానవత స్వచ్ఛంద సేవా సంస్థ సహకారంతో సమకూర్చిన శాంతి రథాన్ని సీఐ ఎల్ .రామకృష్ణ చేతుల మీదుగా ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటువంటి రథమును సమకూర్చడం అభినందనీయ మని కొనియాడారు. శాంతి రథంతోపాటు ఫ్రీజర్ బాక్స్ ప్రారంభించడం జరిగింది. ఈసంస్థ వ్యవస్థాపకుడు రామచంద్రారెడ్డి ఎన్నో సేవ కార్యక్రమాలు చేయడం జరుగుతుందని వక్తలు కొనియాడారు. ఈకార్యక్రమంలో ఎస్సై ఏ. విభూషణరావు, అడ్డరోడ్డు ఏరియా శాఖ చైర్మన్ ఏజర్ల నవీన్ రాజు, అధ్యక్షుడు దాట్ల రాజన్ రాజు, ఉపాధ్యక్షుడు లంక వెంకట్ రమణ, కార్యదర్శి కోరపాటి గోపాలం, కోశాధికారి వెలగా ఆనందరావు ,సంఘం ప్రతినిధులు మధువర్మ, అల్లు నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

మాడుగులలో ఘనంగా మోదమ్మ పాదాలమ్మ తీర్థం

విశాలాంధ్ర-వి.మాడుగుల : మాడుగుల మండలంలో ఘాట్‌రోడ్డు జంక్షన్‌లో ఆదివారం మోదకొండమ్మ పాదాల తీర్థ మహోత్సవం మోదమాంబ వర్తక సంఘం, ఆలయ కమిటీ, ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుండి అమ్మవారిని భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తీర్థంలో గుర్రపు పందాలు ఏర్పాటు చేశారు. ఈపందాలను ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి హాజరై ప్రారంభించారు. అనంతరం కొద్దిసేపు పందాలను తిలకించారు. సాయంత్రం పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

బొజ్జన్నకొండ వద్ద మహిళా పోలీసు కుటుంబ సభ్యులతో విహారయాత్ర

విశాలాంధ్ర-అనకాపల్లి : అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మహిళా సాధికారత వారోత్సవాల్లో భాగంగా ఆదివారం బొజ్జన్నకొండ వద్ద మహిళా పోలీసు కుటుంబ సభ్యులతో విహారయాత్ర నిర్వహించారు. మహిళల హక్కులు, సమానత్వం, భద్రత, రక్షణ తదితర అంశాలపై అవగాహన కల్పించడంతో పాటు, మహిళల శక్తిని, మానసిక స్థైర్యాన్ని, స్వీయ రక్షణ సామర్థ్యాన్ని పెంపొందించడానికి వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. అందులో భాగంగా, అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ శ్రీమతి ఎం.శ్రావణి ఆధ్వర్యంలో, మహిళా పోలీస్ కుటుంబ సభ్యులతో బొజ్జన్నకొండ వద్ద విహారయాత్రలో భాగంగా ఆటపాటల పోటీలు నిర్వహించి, గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమం ద్వారా పని ఒత్తిడి తగ్గి మానసిక ప్రశాంతత పెరుగుతుందని, ఇందులో మహిళా పోలీసులు వారి కుటుంబ సభ్యులు ఉత్సాహంగా పాల్గొని పాటలు పాడి, నృత్యాలు చేస్తూ ఆనందంగా గడిపి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్లు విజయ్ కుమార్, అశోక్ కుమార్, స్వామి నాయుడు, వెంకటనారాయణ, ఎస్ఐలు సత్యనారాయణ, వెంకటేశ్వరరావు, నాగేశ్వరరావు, రాములమ్మ, అలాగే పోలీసు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

విశాలాంధ్ర-చోడవరం రూరల్ : మండలంలో బంగారమ్మపాలెం రామాలయంలో ఆదివారం స్వామివారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ప్రజలు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ మాజీ విప్, అనకాపల్లి పార్లమెంట్ వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ కరణం ధర్మశ్రీ పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. అలాగే స్థానిక పెద్దలు తోపాటు జడ్పిటిసి శ్రీకాంత్ చోడవరం టౌన్ ప్రెసిడెంట్ దేవరపల్లి సత్య, వైస్ ఎంపీపీ బైన ఈశ్వరరావు, వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు కూడా ధర్మశ్రీతో పాల్గొన్నారు.

అపిటోరియా ఫార్మాలో ప్రమాదం : ఒకరికి అస్వస్థత

విశాలాంధ్ర-పరవాడ : జవహార్‌లాల్ నెహ్రూ ఫార్మాసిటీలోని అపిటోరియా ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్ యూనిట్ -6లో శుక్రవారం అర్ధరాత్రి జరిగిన ప్రమాదంలో ఓ కాంట్రాక్ట్ కార్మికుడు అస్వస్థతకు గురై ఆస్పత్రి పాలయ్యారు. దీనికి సంబంధించి పరవాడ సీఐ ఆర్.మల్లికార్జునరావు తెలిపిన వివరా లిలా ఉన్నాయి. ప్రొడెక్షన్ బ్లాక్లో ఎజెటిమైన్ (ఔషధ మధ్యస్థ పదార్థం) ఫిల్టరైజేషన్ తరువాత దాన్ని అన్లోడ్ చేసే పనిని కాంట్రాక్టర్ కార్మికుడు కె.అప్పలనాయుడు చేస్తున్నాడు. అన్లోడ్ అనంతరం పక్కనే ఉన్న డైక్లో రైడ్ (ఎండీసీ)తో ఫిల్టర్ బ్యాగ్‌ను కడిగి ఆర బెట్టడానికి సిద్ధమవుతున్న క్రమంలో ఎండీసీ ప్రభావంతో అతడు అపస్మారక స్థితిలోకి వెళ్లిపో యాడు. శు క్రవారం అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో ఈ సంఘటన చోటు చేసుకుంది. వెంటనే తోటి కార్మికులు అప్పలనాయుడును అగనంపూడి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స చేయించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం విశాఖలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చేర్పించారు. కాగా అస్వస్థతకు గురైన అప్పలనాయుడు గత ఆరేళ్లుగా పనిచేస్తున్నాడు. ఈ మేరకు సీఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇదిలా ఉంటే కార్మికుడికి మెరుగైన వైద్య సేవలు అందించాలని నిర్లక్ష్యంగా వ్యవహరించిన యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఫార్మాసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షుడు గనిశెట్టి సత్యనారాయణ డిమాండ్ చేసారు. ఏహెచ్‌యు పనిచేయకపోవడం వల్ల ఈ ఘటన చోటు చేసుకుందని ఆరోపించారు. కార్మికులకు సక్రమమైన ఎయిర్ సూట్ కలిగిన మాస్కులు ఇవ్వడం లేదన్నారు. ఈ ఘటనపై ఇన్స్పెక్టర్ ఫ్యాక్టరీస్, పోలీస్, పీసీబీ అధికారులు సమగ్ర విచారణ చేసి యాజమాన్యంపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలన్నారు. కార్మికుడు కోలుకునే వరకు పూర్తిస్థాయి వేతనం చెల్లించాలని గనిశెట్టి డిమాండ్ చేశారు. కాగా గతేడాది ఏప్రిల్ లో ఇదే పరిశ్రమలో జరిగిన ప్రమాదంలో విజయనగరం జిల్లాకు చెందిన కార్మికుడి మృతి చెందిన సంగతి తెలిసిందే. పరిశ్రమ యాజమాన్యం నిర్లక్ష్యం వల్లనే ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని గనిశెట్టి మండిపడ్డారు. ఈ పరిశ్రమలోని వరుస ప్రమాదాలపై జిల్లా కలెక్టర్ కు రియాజ్ చేయనున్నట్లు ఆయన తెలిపారు.

అన్నదాతలకు ఫార్మర్ రిజిస్ట్రీ తప్పనిసరి

ప్రతి రైతుకు గుర్తింపు సంఖ్య... వీటి ఆధారంగా సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర-కే.కోటపాడు : సాగు చేస్తున్న ప్రతి రైతుకు ఆధార్ కార్డు తరహాలో విశిష్ట గుర్తింపు కార్డు అందజేసి వాటి ఆధారంగా పీఎం కిసాన్ యోజన ఇతర సంక్షేమ పథకాలు అందజేయడానికి వ్యవసాయ శాఖ అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఇప్పటికే గ్రామాల్లో ఉన్న ప్రతి రైతు సేవా కేంద్రం ఇన్చార్జ్‌లు ఏపీఎస్ఆర్ పోర్టల్ ద్వారా రైతుల వివరాలు నమోదు కార్యక్రమం చురుకుగా చేపడుతున్నారు. పాస్ పుస్తకాలు ఉండి ఆర్ ఓ ఆర్ రికార్డుల్లో నమోదైన రైతులకు మాత్రమే ఈ విశిష్ట గుర్తింపు సంఖ్య కేటాయిస్తారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, వ్యవసాయ యాంత్రీకరణ తదితర వాటిని పొందేందుకు ఈ రిజిస్ట్రీ తప్పనిసరి చేసింది. ప్రతి రైతు తన భూమికి సంబంధించిన వన్ బి కాపీ, ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్ తో రైతు సేవా కేంద్రానికి వెళ్లి ఫార్మర్ రిజిస్ట్రీ చేయించుకోవాలి. ఇప్పటికే ఈ రిజిస్ట్రీ కాలపరిమితి పూర్తయింది. రైతుల్లో ఇంకా వీటిపై అవగాహన లేకపోవడంతో మరికొన్ని రోజులు రిజిస్ట్రేషన్ పొడిగించారు. జిల్లా వ్యవసాయ అధికారి బి.మోహనరావు జిల్లాలో అన్ని మండలాలు విస్తృతంగా పర్యటించి ఫార్మర్ రిజిస్ట్రీ నూరు శాతం అయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. ఇందుకోసం గ్రామాల్లో రైతులతో సమావేశాలు ఏర్పాటు చేస్తున్నారు. కే కోటపాడు మండలంలో ఇప్పటివరకు 9300 మంది రైతులకు రిజిస్ట్రేషన్ చేశారు. ఇంకా 4200 మందికి ఫార్మర్ రిజిస్ట్రీ చేయవలసి ఉంది. జిల్లా వ్యవసాయ అధికారి ఇటీవల కొన్ని గ్రామాలు పర్యటించి ఆన్లైన్ ఫార్మర్ రిజిస్ట్రీ విధానాన్ని పరిశీలించారు. ఒక రైతు పేరు నమోదు చేసే సమయంలో ఆర్ఓఆర్ రికార్డులో ఉన్న తెలుగు పేరుతో ఆధార్లో ఉన్న పేరు సరిపోలకు పోతే విశిష్ట సంఖ్య కేటాయింపు జరగడం లేదు. అటువంటి పేర్లను అప్రూవల్ చేసేందుకు తహసీల్దార్ లాగిన్ కు పంపుతారు. అక్కడ అక్షర దోషాలను సరిచేసి ఆ సమస్యను వారు పరిష్కరించి అప్రూవల్ చేయగానే రైతు సేవా కేంద్రం లాగిన్ కు వస్తుంది. ఆ తరువాత రైతుకు విశిష్ట సంఖ్య కేటాయింపు జరుగుతుంది. అటువంటి ఇబ్బందులు ఏమైనా ఉన్నాయా అని మండల వ్యవసాయాధికారి సోమశేఖర్‌ను అడిగి తెలుసుకున్నారు. రైతు సేవా కేంద్రాల్లో ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకున్న ప్రతి రైతుకు గుర్తింపు కార్డు అందజేస్తామని దీని ఆధారంగా మే నెలలో కేంద్రం విడుదల చేసే పిఎం కిసాన్ నగదు బ్యాంకు ఖాతాలో జమవుతుందని జిల్లా వ్యవసాయ అధికారి వివరించారు.

సుపరిపాలనకు బడ్జెట్ నిదర్శనం

జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ రామ్‌కి

విశాలాంధ్ర-అనకాపల్లి : పేద, బడుగు, బలహీన వర్గాలకు, రైతన్నలకు అండగా, సుపరిపాలనకు నిలువుటద్దంలా 2025 -26 నిలుస్తుందని నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జ్ భీమర శెట్టి రామకృష్ణ (రామ్‌కి) అన్నారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో బడ్జెట్ కేటాయింపులపై జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉత్తరాంధ్రకు ఎంతో విలువనిచ్చి ఈ ప్రాంత అభివృద్ధికి పెద్దపీట వేసిన ప్రధాని నరేంద్ర మోడీకి, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్‌కి, మంత్రి లోకేష్‌ల సారథ్యంలో పోలవరం ఎడమ కాలువకు రూ.1700 కోట్లు కేటాయించడం, సుజల స్రవంతి 2005వ సంవత్సరములో మాజీ మంత్రివ స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ సారథ్యంలో ఉత్తరాంధ్ర రైతుల కష్టాలు తీర్చడం కోసం అప్పటి ప్రభుత్వంలో సుజల స్రవంతి ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసి నాటి నుండి నేటి వరకు ఎటువంటి నిధులు కేటాయించక మధ్యలో ఆగిపోయిన సుజల స్రవంతి ప్రాజెక్టుకు ఈ బడ్జెట్లో 600 కోట్లు కేటాయించి, ఎనిమిది లక్షల ఎకరాల సాగుకు అనుకూలంగా ఈ ప్రభుత్వం రైతుల పక్షాన నిలిచిందన్నారు. సామాన్య ప్రజలకు మేలు చేకూర్చే విధంగా విద్య, వైద్యం కొరకు అత్యధిక నిధులు కేటాయించి ఈ ప్రభుత్వం పేదల ప్రభుత్వంగా నిలుస్తుంది అన్నారు .ఇటువంటి మహత్తర కార్యక్రమం చేపట్టిన కూటమి ప్రభుత్వ పెద్దలకు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాలాభిషేకం చేసి తమ అర్షద్వానాలు ద్వారా హర్షం వ్యక్తం చేశారు.

మిల్లెట్ కిసాన్ మేళాకు తరలివెళ్లిన రైతులు

విశాలాంధ్ర-పాయకరావుపేట : భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి, భారతీయ చిరుధాన్యాల పరిశోధన సంస్థ హైదరాబాద్, చిరుధాన్యాల రైతుల కొరకు మిల్లెట్ కిసాన్ మేళా, ఇండస్ట్రీ మీట్ ఈనెల 3, 4 తేదీలలో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో జరుగుతున్నట్లు తాండవ వ్యాలీ ఉద్యానవన, వ్యవసాయ రైతు ఉత్పత్తిదారుల సంఘం ముఖ్య కార్యనిర్వహణాధికారి జీవివి సత్యనారాయణ తెలిపారు. ఈ మేళాలో శాస్త్రీయ సాగు, జీవవైవిధ్య పరిరక్షణ, పోషకాహార విలువలతో కూడిన చిరుధాన్యాల ఉత్పత్తులు, ప్రాసెసింగ్, మార్కెటింగ్ అంశాలపై, అవగాహన కల్పించేందుకు ప్రత్యేకంగా ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ మేళాకు ఐఐఎంఆర్ ద్వారా ఏర్పరచబడిన రైతు సంఘాలు ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, ఒడిస్సా రాష్ట్రాల నుంచి సుమారు 4 వేల మంది రైతులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులకు ఉపయోగపడే వివిధ చిరుధాన్యాల వంగడాలు, మద్దతు పథకాలు, ఆధునిక వ్యవసాయ యంత్రాల గురించి అవగాహన కల్పిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా చిరుధాన్యాల రైతులు ఆధునిక సాగు, పద్ధతులు వాటి సాంకేతికతలను తెలుసుకొని ఆచరించుటకు ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ మేళాకు ఐఐఎంఆర్ ప్రమోట్ చేసిన ఆంధ్రప్రదేశ్ రైతు ఉత్పత్తిదారుల సంఘాల్లో ఒకటైన పాయకరావుపేటకు చెందిన తాండవ వ్యాలీ ఉద్యానవన, వ్యవసాయ రైతు ఉత్పత్తి దారుల సంఘం నుండి 40 మంది రైతులు తరలి వెళ్లినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ఐఐఎంఆర్ డైరెక్టర్ సి. తార సత్యవతి, డాక్టర్ శ్రీనివాస బాబు, డాక్టర్ సంగప్ప, ఇతర శాస్త్రవేత్తల అధ్వర్యంలో జరుగుతుందని సంఘం ముఖ్య కార్యనిర్వాహణ అధికారి జి.వి.వి. సత్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణ, సూర్యనారాయణ, వర్మ, రైతులు పాల్గొన్నారు.

మైనార్టీలకు బడ్జెట్లో రూ.5434 కోట్లు కేటాయించిన కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు

- గతం కన్నా 1,050 కోట్లు ఎక్కువ
- టిడిపి జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు... షేక్ రెహ్మాన్ (బాబర్)

విశాలాంధ్ర-కశింకోట : కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన జన రంజికమైన నూతన బడ్జెట్లో మైనార్టీలకు పెద్దపీట వేసిన కూటమి సర్కార్‌కు ప్రత్యేక ధన్యవాదాలు అని జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రెహ్మాన్ (బాబర్) పేర్కొన్నారు.మండలం లోని బయ్యవరం గ్రామం లో ఆదివారం సాయంత్రం. నిర్వహించిన విలేకరుల సమావేశంలో బాబర్ మాట్లాడుతూ 2025... 26 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్లో మైనార్టీలకు కూటమి ప్రభుత్వం రూ 5434 కోట్లు కేటాయించడం చాలా ఆనందకరమైన విషయం అన్నారు . ఇది గత బడ్జెట్ కన్నా రూ 1,058 కోట్లు ఎక్కువ అని అన్నారు . మైనార్టీ సబ్ ప్లాన్ కు రూ 2512 కోట్లు కేటాయించిందన్నారు. ఈ విధంగా మైనార్టీల సంక్షేమానికి కృషి చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, మైనారిటీ న్యాయశాఖ మంత్రి యెన్ ఎండి ఫరూక్ , రాష్ట్ర మైనార్టీ సలహాదారులు ఏం ఏ షరీఫ్, మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా ముస్తాక్ అహ్మద్ , లకు ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి ఈ బడ్జెట్ ఎంతో దోహదపడుతుందన్నారు. ముస్లిం మైనార్టీ స్వయం ఉపాధి ఆర్థిక భరోసా కు రూ 173.57 కోట్లు, ఆర్టిఎఫ్ అండ్ ఎం డి ఎఫ్ కు రూ రెడ్డి 229 కోట్లు, ఏపీజే కలాం ఓవర్సీస్ పథకానికి రూ 20 కోట్లు, ఇమాములు మౌజన్ల వేతనాలకు రూ 90 కోట్లు హజ్ యాత్రికులకు రూ 14 కోట్లు, ఉర్దూ అకాడమీకి రూ 10.80 కోట్లు బడ్జెట్లో కేటాయించారు అన్నారు. ముఖ్యంగా రేపటి నుండి ప్రారంభమయ్యే రంజాన్ మాసంలో ముస్లిం ఉద్యోగులు ఒక గంట ముందే ప్రభుత్వ కార్యాలయాలు నుండి వెళ్ళుటకు ఆదేశాలు ఇవ్వడం చాలా ముదావహం అన్నారు. నమాజ్ కొరకు మసీదుల్లో అవసరమైన ఏర్పాటు చేయాలని అధికారులకు ఆర్డర్ ఇవ్వడం సంతోషం అన్నారు. ఈ విధంగా మైనార్టీల సంక్షేమానికి అండ దండగ నిరంతరము పనిచేస్తున్న కూటమి సర్కార్ కు మా మైనార్టీల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు. అదేవిధంగా రంజాన్ నెల ప్రారంభమవుతుందని బాయ్ రంజాన్ నెల ఈరోజు నుండి ఉపవాస దీక్షలు ప్రారంభమయ్యాయి అని ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు అని తెలిపారు. ఈ సమావేశంలో అనకాపల్లి మైనార్టీ పార్లమెంట్ ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎస్ కే అన్సర్ భేగ్, సీనియర్ కార్యకర్త ఎస్.రహంతుల్లా భుఖ , గడుపాల వెంకట అప్పారావు, , మాజీ నూరి మసీద్ అధ్యక్షులు ఐఎం షరీఫ్, అనకాపల్లి పార్లమెంటు ఉపాధ్యక్షులు షేక్ ఖాదర్ భాష (కలాం ఖాదర్), ఏకేపీ నియోజకవర్గ అధ్యక్షులు ఎస్ కే ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

చింత చెట్టు పైనుండి పడి యువకుడు మృతి

విశాలాంధ్ర-గొలుగొండ : బంధువులు ఇంటికి కూలి పనులు నిమిత్తం వచ్చి చింత చెట్టు పై నుండి ప్రమాదవశాస్తు పడిపోవడంతో యువకుడు మృతి చెందిన సంఘటన గొలుగొండ మండలం ముంగర్లపాలెంలో చోటు చేసుకుంది. వీటికి సంబంధించి గొలుగొండ ఎస్సై పి. రామారావు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. అల్లూరి సీతారామరాజు జిల్లా జిమాడుగుల మండలం గడుతూరి గ్రామానికి చెందిన గెమ్మిలి శేఖర్ (29) అనే యువకుడు అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం తన చిన్నాన్న స్వగ్రామమైన సీతకండికి కూలి పనులు నిమిత్తం వచ్చాడు. దీంతో శనివారం సాయంత్రం నాలుగు గంటల సమయంలో చింత చెట్టు పైకి ఎక్కి ప్రమాదవశాస్తూ కాలు జారి పడిపోవడంతో హుటాహుటిన కుటుంబ సభ్యులు నర్సీపట్నం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి వైద్య సేవలు నిమిత్తం తరలించారు. అయితే అప్పటికే మృతి చెందాలని వైద్యులు నిర్ధారించాలన్నారు .ఈ ఘటనపై కేసు నమోదు చేసి పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని బంధువులు కు అప్పగించడం జరిగిందని ఎస్సై రామారావు తెలిపారు.

మహిళలకు ఉచిత గర్భాశయ, రొమ్ము క్యాన్సర్ పరీక్షలు, అవగాహన

విశాలాంధ్ర-పాయకరావుపేట: పాయకరావుపేట, తుని వికాస తరంగిణి ఆధ్వర్యంలో పట్టణంలోని జిల్లా పరిషత్ అతిథి గృహం వద్ద మహిళలకు ఉచిత గర్భాశయ, రొమ్ము క్యాన్సర్ పరీక్షలు, అవగాహన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వికాస తరంగిణి సభ్యురాలు ఆండాళ్ రిందా దేవి మాట్లాడుతూ వివాహమైన ప్రతి మహిళ ఏడాదికోసారి గర్భాశయ, రొమ్ము క్యాన్సర్ పరీక్షలు చేయించుకోవాలన్నారు. గృహిణి బాగుంటేనే గృహం బాగుంటుందని, తద్వారా సమాజం బాగుంటుందని తెలిపారు. ఇప్పటివరకు 1440 ఉచిత వైద్య శిబిరాలు జరిగినట్లు తెలిపారు. మహిళా వైద్యులచే ప్రపంచ ఆరోగ్య సంస్థ ధృవీకరించిన విఐఏ పరీక్షలు, కాల్పోస్కోపి పరీక్షలు చేయించి, ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు. సమస్య ఎక్కువగా ఉన్నవారికి తదుపరి పరీక్షలకు పంపనున్నట్లు తెలిపారు. రొమ్ముకు సంబంధించిన పరీక్షలు స్వయంగా చేసుకునే విధానాన్ని మహిళలకు అవగాహన కలిగిస్తున్నట్లు ఆండాళ్ రిందాదేవి తెలిపారు. వికాస తరంగిణి కాకినాడ టీం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వైద్యాధికారులు అనంతలక్ష్మి, పుష్ప, వికాస తరంగిణి సభ్యులు వెంకటలక్ష్మి, శైలజ, సూర్య, రాణి, దేవి, రాధ తదితరులు పాల్గొన్నారు.

11న గొర్రెలు, మేకల పెంపకందారుల ధర్నా

విశాలాంధ్ర-అనకాపల్లి : గొర్రెలు,మేకల అభివృద్ధి- పెంపకం దారుల సంక్షేమం కోసం రాష్ట్ర బడ్జెట్లో రూ.2500 కోట్లు కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 11 న గుంటూరులో గొర్రెల, మేకల అభివృద్ధి సహకార ఫెడరేషన్ కార్యాలయం ఎదుట ధర్నాను జయప్రదం చేయాలనీ ఆంధ్రప్రదేశ్ గొర్రెల, మేకల పెంపకం దారుల సంఘం జిల్లా కన్వీనర్ కోన లక్ష్మణ చేశారు.మండలం లోని మూలపేట గ్రామం లో జరిగిన సమావేశం జరిగింది. ముందుగా సంబందించిన కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.వ్యవసాయ, మాంసం ఉత్పత్తిలో కీలక పాత్ర పోషిస్తూ ప్రజలకు పౌష్టికాహారాన్ని అందించడంలో నిరంతరం గొర్రెల, మేకల పెంపకందారులు శ్రమిస్తున్నారన్నారు . గొర్రెలు, మేకలు పెంచుతూ 5లక్షల కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్నారన్నారు. తరతరాలుగా గ్రామీణ ప్రాంతాల్లో గొర్రెలు, మేకల పెంపకందారులు అన్ని రకాలుగా వివక్ష గురవుతున్నారని వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగినంత వైద్యం సౌకర్యాలు కల్పించకపోవడంతో పుట్టిన 100గొర్రె పిల్లల్లో 20 నుంచి 30శాతం చనిపోతున్నాయని ఆందోళన వ్యక్తంచేశారు. పశుసంవర్థక అధికారులు సకాలంలో వైద్య సౌకర్యాల కల్పనలో విఫలమవుతున్నారనివిమర్శించారు . గొర్రెల, మేకల పెంపకం దారుల సమస్యల పరిష్కారం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై పెద్ద ఎత్తున ఒత్తిడి తెచ్చేందుకుగాను మార్చి 11 న గుంటూరులోని గొర్రెల మేకల అభివృద్ధి సహకార ఫెడరేషన్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాలో అధిక సంఖ్యలో గొర్రెల, మేకల పెంపకం దారులు పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఈగలఅప్పారావు, ఉప్పిలి ఆదినారాయణ, కదు పుట్టల అప్పారావు, ఐతా రమణ,యు.నూక అప్పారావు, సి హెచ్ అప్పలరాజు పాల్గొన్నారు.

టాలెంట్ టెస్ట్‌లతో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది : కాండ్రేగుల

విశాలాంధ్ర-అనకాపల్లి : విద్యార్థుల ప్రతిభను గుర్తించడానికి టాలెంట్ టెస్ట్‌లు దోహదపడతాయని శ్రీ గౌరీ గ్రంథాలయ కార్యదర్శి కాండ్రేగుల వెంకటరమణ పేర్కొన్నారు. ప్రముఖ పోట పరీక్షల శిక్షణా కేంద్రం శ్రీధర్ సీసీఇ ఆధ్వర్యంలో 'ఏపీ పోలీస్ కానిస్టేబుల్ మెయిన్స్' టాలెంట్ టెస్ట్ శ్రీ గౌరీ గ్రంథాలయంలో ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులనుద్దేశించి ఆయన మాట్లాడుతూ. విద్యార్థులు చదువుతోపాటు టాలెంట్ టెస్ట్‌ల్లో కూడా రాణించాలని, ఇలాంటి టెస్టులు విద్యార్థులను పోటీ పరీక్షలకు సన్నద్ధం చేస్తాయన్నారు. అదే విధంగా పోటీ పరీక్షలు విద్యార్థుల్లో టాలెంట్ టెస్ట్‌లు ప్రేరణ కలిగిస్తాయన్నారు. విద్యార్థుల్లో పోటీతత్వాన్ని పెంచడంతో పాటు ఉత్సాహాన్ని నింపేందుకు శ్రీధర్ సీసీఇ టాలెంట్ టెస్ట్‌ను నిర్వహించడం అభినందనీయమని కాండ్రేగుల వెంకటరమణ అన్నారు. టాలెంట్ టెస్ట్‌లు నిర్వహణ వల్ల విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని అన్నారు. ఈ టెస్ట్‌కు జిల్లా నలుమూలల నుంచి విద్యార్థులు హాజరయ్యారు. కార్యక్రమంలో శ్రీధర్ సీసీఇ సమన్వయకర్త కె.మనోజ్, శ్రీ గౌరీ గ్రంథాలయ కార్యవర్గ సభ్యులు విల్లూరి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

విశాలాంధ్ర-సబ్బవరం : మండలంలోని బంగారమ్మ పాలెం గ్రామంలో ఈనెల 13న జరుగు శ్రీశ్రీ ముత్యాలమ్మ తల్లి పండగ పురస్కరించుకొని గ్రామంలో అదివారం నిర్వహించిన జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను సర్పంచ్ దాడి లావణ్య, కన్నమ నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొని హెడ్ అండ్ ట్రాస్ వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ క్రికెట్ టోర్నమెంట్ బంగారమ్మ పాలెం యూత్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ టికెట్ టోర్నమెంట్ లో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి రూ. 30 వేలు , రెండవ బహుమతి రూ. 20 వేలు, మూడో బహుమతి రూ. 10 వేలు నగదు బహుమతులు, జ్ఞాపకలు అందజేయునున్నట్లు తెలిపారు. ఈనెల 13 వ తేదీ ముత్యాలమ్మ తల్లి పండగ మహోత్సవం వరకు క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి దొడ్డి సూర్య ప్రకాశరావు, గ్రామ కమిటీ దొడ్డి సోమేశ్వరరావు, శిలవరశెట్టి మాలినాయుడు, దొడ్డి రాజ్ కోటి, దొడ్డి వీర అప్పారావు, గ్రామ ప్రజలందరూ పాల్గొన్నారు.

గోటివాడలో నూతన ఫంక్షన్ హాల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-సబ్బవరం : మండలంలోని గొటివాడ గ్రామంలో నూతనంగా నిర్మించిన ఒక ప్రైవేటు ఫంక్షన్ హాల్‌ను పెందుర్తి నియోజకవర్గ శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొని ఫంక్షన్ హాల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంక్షన్ హల్ లు సామాన్యులకు అందుబాటు ధరలో ఉండి, ఉత్తమ సేవలందించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యేకు శ్రీ వెంకటరమణమూర్తి జ్ఞాపికను అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవం కార్యక్రమంలో గొటివాడ సర్పంచ్ సాలాపు మీన వెంకటేశ్వరరావు, మాజీ పిఎసిఎస్ చైర్మన్ బోండా సత్యారావు, కూటమి నాయకులు బలిరెడ్డి అప్పారావు, ఇందల వెంకటరమణ, జనసేన మండల అధ్యక్షులు కర్రి కనకరాజు, బంతికోళ్ల పద్మ, వనం సత్యానారాయణ, పడాల వెంకటరమణ, కోరాడ శ్రీనివాసరావు, కిల్లి వెంకట సత్యనారాయణ, టి.శేఖర్, ఆదారి నాగరాజు ,సీరం అప్పలరాజు, బొగ్గు ఈశ్వరరావు, వడిసెల రమేష్, బోండా శివ, వాకాడ కనకరాజు, ఆదారి వెంకట్, కాల శ్రీను, పెద్దాడ రమణమ్మ, పల్లా రమణ, సబ్బవరపు రమణ, సబ్బవరపు రవి, వెన్నెల నరేష్, ఎన్డీఏ కోటమి నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర-పాయకరావుపేట : బిగ్ టీవీ ఆధ్వర్యంలో హైమా నేత్రాలయం సహకారంతో పట్టణంలోని ఆనంద్ నగర్ కాలనీలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. సుమారు 120 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు తోట నగేష్, టిడిపి నాయకులు గూటూరు శ్రీనివాసరావు, కంటి వైద్యులు పి.ఎస్.ఆర్. ప్రసాద్, వార్డు సభ్యులు మలిపెద్ది వెంకటరమణ, దొంగబాబు, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.